నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శనివారం 1 ఫిబ్రవరి 2025


## క్యాలెండర్లను ఆవిష్కరించిన

### : రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సూర్య దిన పత్రిక 2025 సంవత్సరం క్యాలెండర్ ను శుక్రవారం రోజున రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తూ ప్రజల సమస్యలను వెలికితీస్తుందన్నారు. పత్రికా రంగం కత్తి మీది సాములాంటిదని అన్నారు.ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ-య్యేలా ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరేలా కృషి చేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి మహిపాల్ రెడ్డి, గజ్వేల్ ఆర్ సి జైనుల్ అబద్దీన్, దుబ్బాక ఆర్ సి గొట్టం కోటేశ్వర్ తో పాటు జర్నలిస్టు గడ్డం స్వామి పాల్గొన్నారు.


మిగతా 5లో


## గంజాయి అమ్మకందారుడికి ఐదేళ్లు జైలు శిక్ష

### ✦ రూ. 25 వేల జరిమానా



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో 2009లో ఐదు కిలోల గంజాయి అమ్మకాలు చేపడుతు పట్టుబడిన మహ్మమద్ సెమీ అన్సారీ అలియస్ బిలాల్ కేసులో శుక్రవారం సంగారెడ్డి పస్టుకాస్ అడిషనల్ జిల్లా సేషన్ కోర్టు న్యాయమూర్తి కె. జయంతీ ఐదేళ్లు జైలు శిక్ష, రూ. 25 వేల జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే...2009 సంగారెడ్డి నవాబ్గడ్డ ప్రాంతంలో రౌడీ షీటర్గా ఉంటు గంజాయి అమ్మకాలు చేపడుతున్న మహ్మమద్ సెమీ అన్సారీ అలియస్ బిలాల్ను సంగారెడ్డి ఎక్సైజ్ ఎస్హెచ్ఓ (సీఐ) మధ్నాబాబు ఐదు కిలోల గంజాయితో పట్టుకున్నారు. సీఐ మధ్నాబాబు చార్జీ షీట్ వేయడం, కేసును స్వయంగా విచారించడంతో నిందితుడికి శిక్ష పడింది.అప్పటి సంగారెడ్డి సీఐ మధు బాబు ఇప్పుడు ధూల్పేట్ ఎస్హెచ్ఓగా పని చేస్తున్నారు.సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నుంచి నమోదు చేసిన మూడు కేసుల్లో శిక్షలు పడడం గమర్హం. శిక్ష పడిన బిలాల్ను కోర్టు కానిస్టేబుల్ సి. హెచ్.రాములు బిలాల్ను జైలుకు తరలించారు.గంజాయి అమ్మకాలు చేపట్టిన వ్యక్తి ఐదేళ్లు శిక్షపడే విధంగా చార్జీ షీట్ను తయారు చేసిన సీఐ మధ్నాబాబును ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి అభినందించారు.

## కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఐఐటీ సందర్శన

### : స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్




మిగతా 5లో






## గడ్డపోతారం మున్సిపాలిటీని సందర్శించిన అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం నూతన మున్సిపాలిటీని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా పలు రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత విమర్శలు చేస్తే

### ఊరుకోం ఖేడ్ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : గత పాలకులు వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకోబోమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి హెచ్చరించారు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ రాష్ట్రాన్ని దివాలా తీసిన బిఆర్ఎస్ నాయకులు కేవలం బురదజల్లేందుకు పని కట్టుకున్నారని విమర్శించారు ప్రతిపక్షాలు నిర్మాణాత్మక సూచనలు చేయాలని కోరారు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.**

## దోపిడీకి పాల్పడుతున్న నకిలీ ముఠాకు తగిన బుద్ధి చెబుతాం

## - టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు : ఖాజా విరాహత్ అలీ హెచ్చరిక



గజ్వేల్, మేజర్ న్యూస్ : సమాజ జ్ఞానం, జర్నలిజం విలువల పట్ల అవగాహనా లేకుండా, జర్నలిస్టుల పేరుతో సంచరిస్తూ, దోపిడికి పాల్పడుతూ పవిత్రమైన జర్నలిజం వృత్తికి మచ్చ తెస్తున్న నకిలీ ముఠాలకు తగినరీతిలో బుద్ధి చెప్పక తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు ఖాజావిరాహత్ అలీ హెచ్చరించారు. గురువారం నాడు గజ్వేల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన గజ్వేల్ నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశం, యూనియన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి విరాహత్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఇటీవల కాలంలో జర్నలిస్టుల పేరుతో కొన్ని అసాంఘిక శక్తుల ఆగడాలు మితిమీరి పోతున్నాయని, ప్రజలను, అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి ముఠాల కదలికలపై తమ సంఘం కన్నేసి పెట్టిందని, ప్రజాకోర్టులో వారికి శిక్ష పడేలా చర్యలు చేపడుతున్నట్లు విరాహత్ అలీ స్పష్టం చేశారు. సుదీర్ఘ సామాజిక చరిత్ర కలిగి ఉన్న గజ్వేల్ ప్రెస్ క్లబ్



ను స్థాపించి 25యేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా రజతోత్సవాలు జరిపేందుకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే అవిశ్రాంతంగా కృషి చేస్తుందన్నారు. ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఇండ్లు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల మంజూరీ తదితర సంక్షేమ చర్యల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎన్నెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమార్చనలు

పెద్దశంకరంపేట మేజర్ న్యూస్: వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. బ్రాహ్మణులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి పీఠం ఎదుట కుంకుమర్చలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అహింసా మార్గమే మానవాళికి శ్రేయ-స్కరమని, ప్రాణం కన్నా మానమే మిన్న అని ఆత్మార్పణ చేసి చరిత్రలో తొలిత్యాగశీలిగా ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవి కన్యకాపరమేశ్వరీ అని అన్నారు. హిందువులకు కాశీ, మహమ్మదీయులకు మక్కా, క్రైస్తవులకు జెరు-సలాం, సిక్కులకు స్వర్ణదేవాలయం ఎంత పవిత్రంగా భావిస్తారో అదే రీతిలో ఆర్యవైశ్యులు శ్రీవాసవిమాతను జన్మస్థలమైన పెనుగొండ వాసవిమాతను అంత



పవిత్రంగా భావిస్తూ దర్శించుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మి, మండల మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన, చకిలం విశాల, తదితరులున్నారు.

## తిమ్మాపూర్ గ్రామంలో జరగబోయే శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపనకు అహ్వాన పత్రిక



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈనెల ఫిబ్రవరి 2 వ తేదీన జరగబోయే శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపనకు రావలసిందిగా మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ను తిమ్మాపూర్ గౌడ సంఘం సభ్యులు మరియు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన హరీష్ రావు రెండవ తారీకు మధ్యాహ్నం రెండు గంటలకు తిమ్మాపూర్ లో జరిగే రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రానున్నట్టు గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సారా రామ గౌడ్, మాజీ ఎంపీటీసీలు శంకర్ గౌడ్, కిషోర్ గౌడ్, అంజా గౌడ్, తిమ్మాపూర్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గన్నారు.

## కొమురేల్లి మల్లన్న పదిహేను రోజుల హుండీ ఆదాయం



కొమురవెల్లి మేజర్ న్యూస్ : సిద్ధిపేట జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందిన కొమురవెల్లి మల్లన్న దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది గత పదిహేను రోజులుగా భక్తులు హుండిలో సమర్పించిన మొక్కుబడులను శుక్రవారం రోజున ఆలయ ముఖమండపం లో లెక్కించడం జరిగింది అందులో నగదు 58,47,941/-రూపాయలు మిశ్రమ బంగారం 31 గ్రా|| మిశ్రమ వెండి 006కి|| విదేశీ కరెన్సీ 24 నోట్లు మిశ్రమ బియ్యం- 11 క్వింటాలు వచ్చాయన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే రామాంజనేయులు , శ్రీమతి పి విజయలక్ష్మి



ఇన్స్పెక్టర్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్, ధర్మకర్తలు కొప్పరపు జయ ప్రకాష్ రెడ్డి , కాయిత మోహన్ రెడ్డి, చిగిరి కొమురయ్య , అల్లం శ్రీనివాస్ ,మామిడాల లక్ష్మి ,ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్ ,పర్యవేక్షకులు శ్రీ రాములు , సురేందర్ మరియు ఆలయ అర్చకులు సిబ్బంది హుండీ లెక్కింపు లో శివ రామ కృష్ణ భజన మండలి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు మరియు తెలంగాణ గ్రామిన బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రేపటి నుండి తొగర్ పల్లిలో సప్తముఖి పోచమ్మ దశమ వార్షికోత్సవ మహోత్సవాలు

కొండాపూర్. శ్రీశ్రీశ్రీ సత్తముఖి పోచమ్మ దేవి దశమ వార్షికోత్సవ ఉత్సవాలను ఫిబ్రవరి 2వ తేదీ నుండి తొగరపల్లిలో వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ధర్మకర్త ప్రసాద్ గౌడ్ తెలిపారు. 2వ తేదీన దేవాలయంలో గురు ప్రార్థన అఖండ దీపారాధన , 3న గురు ప్రార్థన, గో పూజ, వరుణ యానము, నవ చండి పారాయణం,4న స్థాపిత మంటప పూజలు , మంటప దేవత హెూమాలు, రుద్ర హెూమమ్మ,బలి ప్రధానం, మహపూర్ణ హారతి తో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ధర్మకర్త ప్రసాద్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .

## గ్రామ ప్రథమ పౌరుని అధికారం దళితులకు దక్కేనా,,?

### గొల్లపల్లిలో ఎస్సి రిజర్వేషన్ ఇప్పటికి రాలేదు

కొండాపూర్ మేజర్ న్యూస్ :మండలంలోని గొల్లపల్లి గ్రామం, గ్రామపంచాయతీ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ అందరి ద్రాక్ష గానే మిగిలిపోయింది. దళితులకు రాజ్యాధికారం రాకుండా చేసింది ఎవరు, అధికారంలో ఉన్న నాయకుల, పట్టించుకోని అధికారుల అనే సందేహాన్ని గ్రామ, మండల రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. వారికి ఉన్నటువంటి రాజకీయ పలుకుబడితో ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా రిజర్వేషన్లు ఖరారు చేసే అధికారులు గొల్లపల్లి గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ వచ్చేలా చూడాలని ఆ గ్రామస్తులు కోరుకుంటున్నారు. మండలంలోని ముని దేవునిపల్లి, మల్కాపూర్, మారేపల్లి మేజర్ గ్రామపంచాయతీలు అయినప్పటికీ ని ఎస్సీ మహిళా రిజర్వేషన్ ఇప్పటివరకు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బిసి కుల గణన చేపట్టి పూర్తి చేసింది. జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా మండల, జిల్లా అధికారులు పరిశీలించి సరైన రిజర్వేషన్ కల్పించాలని కోరుకుంటున్నారు.

## విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

కొండాపూర్ మేజర్ న్యూస్:-విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి కొండాపూర్ మండల విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా రేపు అనగా 01/02/2025. శనివారం ఉదయం 12 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు 33/11%ఎజ% మల్కాపూర్ మరియు 33/11%ఎజ% గొల్లపల్లి సబ్ స్టేషన్లలో అత్యవసర మరమత్తుల కారణంగా విటీ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఉంటుంది కావున వినియోగదారులు అందరూ సహకరించా గలరని విద్యుత్ ఏ ఈ సిద్ది రాజ తెలిపారు.

## ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం అభినందనీయం

### బొల్లారం మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీ.సీ కాలనీకి చెందిన శ్రీనివాస్ చారి ఏర్పాటుచేసిన వుడ్ షాపును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వయం ఉ పాధి అవకాశాలను సృష్టించుకోవడం అభినందనీయమని అన్నారు. వ్యాపార సంస్థ వృద్ధిలోకి రావాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కౌన్సిలర్ చంద్రారెడ్డి'ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, స్థానికులు అరుణ, నానీ, శ్రీను, బీరప్ప, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువుకు పుస్తెమెట్టెలు అందజేసిన

### మార్కుక్ మండల్ బి ఆర్ ఎస్ బి సి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్



మార్కుక్ మేజర్ న్యూస్: మండలం లోనిపాములపర్తి గ్రామానికి చెందిన నిల కవిత ఐలయ్య గారి కూతురు రాధికా వివాహానికి పుస్తెమెట్టెలు శుక్రవారంఅందజేసిన మేకల కనకయ్య ముదిరాజ్ వారితో పాటు మార్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ కొట్టాల మహేష్ రామచంద్రం తదితరులు వున్నారు.

## దూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం నూతన కార్యవర్గం శుక్రవారం నాడు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ విచ్చేసి కార్యవర్గానికి ఆశీస్సులు తెలపడం జరిగింది. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా మడుపతి అడివయ్య స్వామి, కార్యదర్శిగా రాజశేఖర్ శర్మ, కోశాధికారిగా మడుపతి శంభుప్రసాద్ స్వామి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన ధూపదీప నైవేద్య అర్చకులు అందరూ కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఆశయాలకు తోడ్పాటు చేస్తామని తెలుపడం జరిగింది. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపడం జరిగింది.



## క్రీడలలో సత్తా చాటిన కళాశాల విద్యార్థులు




రామాయంపేట మేజర్ న్యూస్: రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు క్రీడా పోటీలలో సత్తా చాటినట్లు, కళాశాల ప్రిన్సిపాల్, హిమ జ్యోతి చెప్పారు మినిస్టర్ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు అందులో కబడ్డీ కోకో పోటీలలో విద్యార్థులు పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచారన్నారు వారికి పోటీ నిర్వాకులు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారని చెప్పారు చదువుతోపాటు క్రీడలలో ముందుకు పోవాలని ఆమె సూచించారు కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్స్ ఇన్చార్జ్ బాలాగౌడ్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన డిపిఓ



కొండపాక మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ డిపిఓ దేవకి దేవి శుక్రవారం తమ కార్యాలయంలో ఆవిష్కరించారు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు రాగల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ యాదవ్ కోశాధికారి పరశురాములు సంతోష్ కుమార్ రవి రాజు మైపాల్ రెడ్డి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన బొల్లారం మున్సిపల్ నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:హైదరాబాద్ మహానగరంలోని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును శుక్రవారం జిన్నారం మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను వివరించారు. పార్టీ తరపున చేపడుతున్న కార్యక్రమాలను ఆయనకు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

**- బండి సంజయ్ వాక్యాలు విభజించు పాలించు.**

**- అనే పదానికి నిదర్శనం బిజెపి ముమ్మాటికి దళితులపై కుట్ర**



పుల్కల్ మేజర్ న్యూస్:ప్రజా యుద్ధనౌక గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని పుల్కల్ మండల దళిత సంఘాలు భగ్గుమన్నాయి శుక్రవారం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం బస్వాపూర్ మోడల్ స్కూల్ చౌరస్తా వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఇది కేవలం బండి సంజయ్ వాక్యాలకే పరిమితం కాలేదని దీని వెనుక ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్ర దాగి ఉందని ఇది ప్రజాస్వామ్యం మీద జరుగుతున్న దాడి అని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మేధావులు అందరూ కలిసి ఆర్ఎస్ఎస్ బిజెపి పైన పోరాటం చేయవలసిన అవసరం ఉందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పుల్కల్ దళిత సంఘ నాయకులు నిరంజన్, మేతరి పోచయ్య ,మధుసూదన్ ,రాజు, కరుణాకర్, రవి కుమార్, గిరి ,ప్రసాద్, ప్రకాష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఉర్స్ ఉత్సవాలలో పాల్గొన్న నాయకులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప బస్తిలోని హజ్రద్ మైభూ సుభాని దర్గాలో సలానా ఉడిబి ఉర్స్ శరీఫ్ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, బొల్లారం బిజెపి పట్టణ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.దర్గా నిర్వాహకులు నాయకులకు శాలువతో ఘనంగా సన్మానించారు. ప్రతి ఏటా ఉత్సవాలను నిర్వహించడం సంతోషంగా ఉందని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో కొలన్ రితీష్ రెడ్డి,కమిటీ సభ్యులు శభాజ్, ఎస్.కె కాసిం, ఇమ్రాన్, రపు, సాను, ఆకు, యునస్, పాషా, హైమద్, స్థానికులు కృష్ణ, శ్రీనివాస్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



మద్దూర్/మేజర్ న్యూస్ : చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. సందర్భంగా మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన నలుసాని రాజిరెడ్డి (45) గత కొన్ని సంవత్సరాలుగా నరాల వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్న నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది రేబర్తి వంగపల్లి గ్రామాల మధ్య గల తన వ్యవసాయ భావి వద్ద చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావు కలిసిన

### టిఆర్ఎస్ నాయకుడు ఆదర్శ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్ : మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కె.టి.రామ రావు తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి .అనంతరం పట్టాన్చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ కూతురు వివాహ పత్రిక ఇవ్వడం జరిగింది.వారి తో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి,జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి,తెల్లపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, తెల్లపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లు, పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామికి లక్ష రూపాయల విరాళం

### భక్తుల ద్వారానే దేవాలయ అభివృద్ధి సాధ్యం

కొమురవెల్లి మేజర్ న్యూస్ : సిద్ధిపేట జిల్లా లోని ప్రసిద్ధి చెందిన కొమురవెల్లి



మల్లన్న దేవాలయంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి నిత్య అన్నదాన పథకం నందు మహారాజ పోషకులుగా మియాపూర్ హైదరాబాద్ కు చెందిన డి కుమారస్వామి పద్మ దంపతులు ఒక లక్ష వంద పదహార్లు (100116 )రూపాయలు చెల్లించి ఈవో శ్రీ రామాంజనేయులు ద్వారా రసీదు తీసుకోవడం జరిగింది అనంతరం ఈవో మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానం చాలా ముఖ్యమైనదని భక్తుల ద్వారానే దేవాలయ అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎవరైనా దేవాలయంలో గదుల నిర్మించే దాతలు వుంటే దేవాలయ కార్యాలయంలో సంప్రదించగలరని జాతర అనంతరం 100 రూముల సత్ర నిర్మాణం చేపడతామని ఆలయ ఈవో గారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ యాదవ్ ధర్మకర్త జయప్రకాశ్ రెడ్డి ఉన్నారు.

## బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి




కొడిపల్లి మేజర్ న్యూస్: బొలెరో వాహనం టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తున్న ఓ వ్యక్తి నీ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రమైన కొడిపల్లి లో స్థానిక ప్రభుత్వాసుపత్రి ముందు చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మద్దెల రాములు 50 హైదరాబాద్ కు చెందిన శేరి దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగా మధ్యాహ్నం తన టీవీఎస్ ఎక్సెల్ టిఎస్35 ఈ 9632 పై ఇంటికి వచ్చి భోజనం చేసి తిరిగి వెళుతుండగా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నర్సాపూర్ నుండి మెదక్ వైపు వెళ్తున్న బొలెరో టిఎస్ 35 టి 9708 గల వాహనం ఢీకొట్టడంతో రాములకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ లో మెదక్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాములు మృతి చెందాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు .

# పెండింగ్ ఉన్న కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించిన : సిపి.అనురాధ

✦ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ నియమ నిబంధనలు పకడ్బందీగా అమలుపరచాలి ✦ లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి ✦ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి జాగ్రత్త చర్యలు తీసుకోవాలి






సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం విధులు నిర్వహించాలనీ సిపి అనురాధ శుక్రవారం రోజున పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తెలిపారు.ఎలక్షన్ కోడ్ నియమ నిబంధనలు పకడ్బందీగా అమలుపరచాలన్నారు. 2023, 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ గురించి ఫిర్యాదుదారులకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలనీ రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ పై దృష్టి సారించాలని తెలిపారు.కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలనీ చెప్పారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రెవెన్యూ అధికారులతో కలిసి సివిల్ రైట్స్ డే కార్యక్రమాలు తప్పకుండా నిర్వహించాలని అన్నారు.డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దన్నారు. నాన్ బేలబుల్ వారెంట్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల గురించి రోడ్ సేఫ్టీ కమిటీ, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలన్నారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలన్నారు. యంటి అపెండర్స్, సస్పెక్ట్స్, కేడీలు, డిసీలు, రౌడీలు, పై నిఘా ఉంచి వారి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అన్నారు.పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు కమ్యూనిటీ పోలీసు ఇందులో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్ ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, అభయ యాప్, సామాజిక రుక్మతల గురించి కాలేజీలలో స్కూల్లలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలన్నారు. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలని చెప్పారు.ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తంరెడ్డి, సతీష్, రవీందర్, సుమన్ కుమార్, యాదగిరి, శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్లు/ సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# పాత మంజూరు లకు కొత్త పూత

● బీటీ రోడ్ల కోసం గత ప్రభుత్వం లో 26కోట్లు మంజూరు కాగా రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ● ఎమ్మెల్యే కృషి తో రద్దు చేసిన వాటిలో బీటీ రోడ్ల కోసం రూ. 10 కోట్లు మంజూరు ● రద్దు చేసిన నిధులను తిరిగి మంజూరు చేయాలి

**: దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్‌బీ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. దుబ్బాక నియోజకవర్గం లోని మట్టి రోడ్లకు మహర్దశ కోసం కృషి చేస్తున్నారు.గత ప్రభుత్వం హయాంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషి తో బీటీ రోడ్ల కోసం ఎస్ డీ ఎఫ్ ద్వారా రూ. 40 కోట్లు మంజూరు చేయించారు.తర్వాత నియోజకవర్గం లోని 14 బీటీ రోడ్లకు గానూ రూ. 26 కోట్లు మంజూరు చేయించగా కొత్త గా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది.తర్వాత ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కృషి తో రద్దు అయిన వాటిలో నియోజకవర్గం లోని తొగుట దుబ్బాక అక్బర్ పేట - భూంపల్లి మండలాల్లోని 5 రోడ్లకు గానూ పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 26 కిలోమీటర్ల మట్టి రోడ్డుకు బీటీ రోడ్డు మంజూరు కోసం రూ. 10.51 కోట్లు మంజూరు చేసింది. తొగుట మండలం లోని తుక్కాపూర్ నుండి కాన్గల్ లింగంపేట ఎక్స్ రోడ్ కు. రూ. 1.66 కోట్లు, తొగుట మండలం లోని వర్ధరాజ్ పల్లి నుండి మగ్రి కుంట రోడ్డు కు రూ.2.16 కోట్లు, అక్బర్ పేట - భూంపల్లి మండలం లోని చిట్టాపూర్, మోతె, కాసులాబాద్, రోడ్డుకు రూ. 3, 43 కోట్లు, వీరారెడ్డిపల్లి, జంగపల్లి, దౌల్తాబాద్ రోడ్డు కు రూ: 1కోటి, దుబ్బాక మండలం లోని మెదక్ పీ డబ్ల్యూ రోడ్ నుండి ధర్మాజీ పేట, రామక్కపేట ఎక్స్ రోడ్ కు రూ : 2.24 కోట్లు మంజూరు చేయించారు ఇట్టి రోడ్ల మంజూరు గత ప్రభుత్వం లో రాగా కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసింది.తిరిగి ఈ మట్టి రోడ్లకు నిధులు కేటాయించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు రావడం జరిగింది..గతం లో మంజూరు అయిన 14రోడ్ల లో కేవలం 5 రోడ్లకు మంజూరు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పై రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని, తమ ప్రభుత్వం లో మంజూరు అయిన 14 రోడ్లకు గాను కేవలం 5 రోడ్లకు మాత్రమే మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు.. ఇప్పటికైనా స్పందించి మిగిలిన రోడ్లకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నిధులు తిరిగి మంజూరు చేసిన మంత్రివర్యులు సీతక్క కు కృతజ్ఞతలు తెలిపారు.

# గజఈతగాళ్లను అభినందించి నగదు పురస్కారం అందజేసిన

**: పోలీస్ కమిషనర్ అనురాధ**




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లా పరిధిలోని కొండపోచమ్మ సాగర్ లో ఇటీవల నీటిలో మునిగి చనిపోయిన వ్యక్తుల డెడ్ బాడీలను త్వరగా బయటకు తెచ్చిన గజ ఈతగాళ్లు తొడంగల యాదగిరి, తొడంగల కృష్ణ, తొడంగల రాజేందర్, తొడంగల నాగరాజు, తొడంగల మహేష్, తొడంగల రాజు లను సిపి అనురాధ శుక్రవారం రోజున పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అభినందించి నగదు పురస్కారం అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గజఈతగాల్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సిబ్బందికి సూచించారు. గత కొన్ని సంవత్సరాలు నుండి సేవలు అందిస్తున్నందుకు గజ ఈతగాళ్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ రూరల్ సీఎం మహేందర్ రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, ములుగు ఎస్ఐ విజయకుమార్, పోలవరం ఎస్సీ కరుణాకర్ రెడ్డి, మరుకుకు ఎస్ఐ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో గడపాలి

**: సిపి. అనురాధ**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని కానిస్టేబుల్ నుండి ఎస్ఐ వరకు పదవోన్నతి పొంది ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందిన తోట రవీందర్ ను సిపి అనురాధ శుక్రవారం రోజున తన కార్యాలయంలో అభినందించి సన్మాన పత్రం, మెమంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించాలని సూచించారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు” అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారని కొనియాడారు.పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ పూర్ణచందర్, తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సిఎం రీలిప్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన

**దుబ్బాక మండల పార్టీ నాయకులు**

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: సిఎం రీలిఫ్ ఫండ్ నిరూపేదలకు వరం లాంటిదని దుబ్బాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి అన్నారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఆదేశాల మేరకు దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన యాదయ్యకు 60.000/- రూపాయల చెక్కును వారికీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కడుదూరి నరేందర్ రెడ్డి. పోతారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గడిల జనార్దన్ రెడ్డి. ధనుంజయ్. సంపతి రాజేందర్. ప్రవీణ్ కుమార్. ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి**



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కామారతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా జరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవచింతనను పెంపొందించుకోవాలని కోరారు. నియోజకవర్గం వ్యాప్తంగా పరమత సహనాన్ని పెంపొందిస్తూ ఆలయాలు చర్చిలు మసీదులు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోమిరెడ్డి,. మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆదర్శ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్యామ్ రావు, ఉమేష్, శ్రీనివాస్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఐఐటీ సందర్శన

## : స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ–హైదరాబాద్ ఐఐటి (కంది) ని సందర్శించిన కేరళ గవర్నర్ గౌరవ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గవర్నర్కు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఐఐటీ క్యాంపస్లో గవర్నర్ పర్యటన సందర్భంగా అధ్యాపకులతో పాటు ఇతర అధికారులు పెద్ద ఎత్తున హాజరై స్వాగతం పలికారు .ఈ సందర్భముగా జిల్లా అభివృద్ధికి సంబంధించి ఐఐటీ తో భాగస్వామ్య అవకాశాల గురించి కలెక్టర్ వివరించారు . ఈ సందర్భముగా కళాశాల డైరెక్టర్ నూతన పరిశోధనలు, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు, ఐఐటీ నుంచి ప్రభుత్వ రంగ అభివృద్ధికి తోడ్పాటు వంటి విషయాలపై గవర్నర్కు వివరించారు. ఐఐటీ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ల్యాబ్ లో అత్యాధునిక పరిశోధనలు, స్టార్టప్ సహకారాలు, పరిశ్రమలతో భాగస్వామ్యాల గురించి గవర్నర్కు వివరించారు. ముఖ్యంగా ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ ఫ్యూయల్ టెక్నాలజీ తదితర రంగాల్లో ఐఐటీ చేస్తున్న పరిశోధనలపై ప్రాముఖ్యతను వివరించారు ఈ సందర్భముగా గవర్నర్ మాట్లాడుతూ భవిష్యత్ భారతదేశ నిర్మాణంలో ఐఐటీ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలి. ఆధునిక సాంకేతికత వినియోగంతో దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలి. విద్యార్థుల నూతన ఆవిష్కరణలు, స్టార్టప్లు ప్రోత్సహించేందుకు ప్రభుత్వ



సహాయం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ డైరెక్టర్, ప్రొఫెసర్ బి ఎస్ మూర్తి , అదనపు ఎస్పీ సంజీవరావు ,ఆర్డీఓ రవీందర్ రెడ్డి , డిఎస్పీ సత్తియ్యా, కంది తహసీల్దార్ విజయలక్ష్మి ,డిటి మల్లయ్య , సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

# తెల్లాపూర్ చెరువుల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ సమీక్ష.



సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి....రామచంద్రపురం మండలం , తెల్లాపూర్ ప్రాంతంలోని మూడు ప్రధాన చెరువుల అభివృద్ధి, పరిరక్షణ, నీటి నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరిచే అంశాలపై శుక్రవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష నిర్వహించారు. చెరువుల ప్రస్తుత స్థితిగతులను అధ్యయనం చేసి, వాటి పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి లతో కలిసి సమీక్షించారు. ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, నీటి వనరులను పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. వాటిపై అక్రమ ఆక్రమణలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెరువులకు అనుబంధంగా ఉన్న ఎఫ్టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్ పరిధులను గుర్తించి ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. గతం లో చెరువుల నీటి నిల్వ స్థాయిలు, ఆక్రమణ పరిస్థితులు, పర్యావరణ మార్పులు ఎలా ఉన్నాయనే సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. చెరువుల అసలు పరిమాణం, ప్రస్తుత స్థితిని పోల్చి డిజిటల్ మ్యాప్స్, సర్వే డేటా ఆధారంగా పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తెల్లాపూర్ ప్రాంతం హెచ్ఎండిఏ పరిధిలోని భవనాల అనుమతులను చాలా జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు . ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హెచ్ఎండిఏ, రెవెన్యూ, నీటిపారుదల శాఖలు కలిసి సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదలశాఖ ఈ ఈ జయభీమ్ , ఆర్డీఓ రవీందర్ రెడ్డి , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో శుక్రవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంతం చెయ్యాలని ముఖ్యంగా ఏక్కడినుండి రవాణా అవుతుందో నిఘా పెట్టాలని పోలిస్ అదికారులకు తెలిపారు. సోషల్ మీడియాలో డ్రగ్స్ అవేర్నెస్ వీడియోలు, పోటోలలతో ప్రచారం చెయ్యాలని సూచించారు. విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల ముందు డ్రాపౌట్ విద్యార్థులు మరియు ఇతరులు కాని డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలిస్ అధికారులకు తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, పిల్లల ప్రవర్తన లో తెడా వచ్చిన వారి గుర్చి తెలియడానికి టోల్ ఫ్రి నం.1908 డయల్ చెయ్యాలని మరియు జిల్లా అసుపత్రి లో డి–అడిక్షన్ సెంటర్ కి పంపించాలని సూచించారు. ఆర్టీసి కండక్టర్ మరియు డ్రైవర్ లకు సైతం డ్రగ్స్ రవాణా జరగకుండా బస్సు లో గుర్తించే చర్యల గూర్చి పోలిస్ అధికారులు శిక్షణ ఇవ్వాలని జిల్లాలో బయటి ప్రాంతాల నుండి మత్తుపదార్థాల తరలింపు జరగకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ రహదారుల వెంబడి అనధికారిక డివైడర్ కటింగ్స్ లను ముసి వెయ్యాలని అలాగే ఇతర గ్రామాల నుండి రహదారి కలిసే ప్రాతంలో స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని హెచ్ కె ఆర్ అధికారులకు తెలిపారు. రహదారుల వెంబడి డ్రంక్ అండ్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ లపై అధికారులు కఠినంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా, కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ, పోలిస్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈ వెంకటేశ్వర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస మూర్తి,జిల్లా వైద్యాధికారి డా. పల్వన్ కుమార్, డీడబ్ల్యూవో లక్ష్మి కాంత్ రెడ్డి, డిఏఓ రాధిక, సిద్దిపేట గజ్వేల్ హుస్నాబాద్ ఎసిపిలు మధు, పురుషోత్తం, సతీష్, ఇన్స్పెక్టర్ సిసిఎంబి రామకృష్ణ, ట్రాపిక్ సిఐ గజ్వేల్ మురళి, జిజిఎచ్ సూపరిండెంట్ శాంతి, ఆర్టీసీ ఎఎం మహేశ్వరి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటిసిల ఏర్పాటుపై

## అభ్యంతరాల దరఖాస్తులు



మద్దూర్/దూల్మిట్ట మేజర్ న్యూస్: మద్దూర్ దూల్మిట్ట మండలాలకు ఎంపిటిసిల డ్రాఫ్ట్ లిస్ట్ పై లద్నూర్ అర్జున్ పట్ల కమలాయపల్లి కూటిగల్ గాగిలాపూర్ గ్రామాల వివిధ పార్టీల నాయకులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ శుక్రవారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేశారు. మద్దూరు మండలంలో 11 గ్రామాలు ఉండగా అందులో 7 ఎంపిటిసి స్థానాలను ఎంపిక చేయగా దీనిపై లద్నూర్ గ్రామాన్ని సపరేట్ ఎంపిటిసిగా ఏర్పాటు చేయాలని వివిధ పార్టీల నాయకులు ఎంపీడీవో ఒక వినతి పత్రం అందజేశారు. దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ తోపాటు కూటిగల్ రెడ్యా నాయక్ తండ గ్రామాలను కలుపుకొని ఒకటే ఎంపిటిసి ఉండగా దూల్మిట్ట మండలానికి ఐదు ఎంపిటిసిలు ఏర్పాటు చేయడంతో కొండాపూర్ ఎంపీటీసీ పరిధిలో నుండి కూటిగల్ రెడ్యానాయక్ తండ గ్రామాలను కలుపుకొని ఒక ఎంపీటీసీని ఏర్పాటు చేయాలని కూటిగల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ దోమ బాలమణి బాలకృష్ణ టిఆర్ఎస్ మండల నాయకులు ధరావత్ సురేష్ నాయక్ లు ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. అర్జున్ పట్ల కమలాయపల్లి గ్రామాలను ఎంపీటీసీగా ఏర్పాటు చేస్తూ మద్దూరు మండల మండలంలో కలపడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ పార్టీలకతీతంగా ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కేడి, డిసి, రౌడీ సస్పెక్ట్ లకు కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీస్ కమిషనర్ అనురాధ

● సత్ప్రవర్తనతో మెలగాలి ● సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి ● ఎలాంటి నేరాలకు పాల్పడవద్దు

● ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జిల్లాలో ఉన్న కేడి, డిసి, రౌడీ, సస్పెక్ట్ లు సత్ప్రవర్తనతో ఉన్నవారికి పోలీసుల సహాయ సహకారాలు ఉంటాయని సిపి అనురాధ శుక్రవారం రోజున తన కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిలింగ్ లో తెలిపారు. ప్రవర్తనను బట్టి మీపై ఉన్న షీట్స్ క్లోజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. సస్పెక్ట్ ల వివరాలు ఎక్కడ ఉంటున్నారు ఏం చేస్తున్నారు ప్రస్తుతం వారి జీవన విధానం గురించి తదితర అంశాలు తెలుసుకున్నారు. ఇప్పటినుండి సత్ప్రవర్తనతో ఉండాలని కుటుంబంలో సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న సాయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరంతరం నిఘా కొనసాగుతుందనిసస్పెక్ట్ ల పై హి స్టరీ షీట్స్ మెయిన్టైన్ చేస్తున్నామన్నారు. ఎటువంటి గొడవలు సృష్టించడం గాని, వేరే వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగేలాగా ప్రవర్తించ కూడదని శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, ఆవాంచనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడతాయని చెప్పారు. నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు మరియు శాంతియుత వాతావరణానికి భంగం కలిగేస్తే కఠిన చర్యలు తీసుకొవడం జరుగుతుందని అన్నారు. తీవ్రతరమైన నేరాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితిలలో ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజల భద్రత, శాంతియుత వాతావరణం నెలకొల్పి, నేరాల నియంత్రణే లక్ష్యంగా ముందుకు సాగుతాం అన్నారు.నేను ఈ రోజు ఒక కొత్త జీవితం ప్రారంభిస్తున్నాను. నేను ఇకపై నా కుటుంబాన్ని, నా భవిష్యత్తును రక్షించడానికి నేను కట్టుబడి ఉంటాను.నా లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడతాను. బాగోగులు ఉండే మంచి జీవితాన్ని ఎన్నుకుంటాను. సమాజానికి ఒక ఆదర్శంగా నిలుస్తాను నన్ను ప్రేమించే వారిని బాధపెట్టను. నేను నా కొరకు,నా కుటుంబ సభ్యులకు,సమాజం కోసం మంచివాడిగా మారతాను అంటూ వారిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తంరెడ్డి, సతీష్, రవీందర్, సుమన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్ లో తూప్రాన్ మాజీ చైర్మన్‌కు రాఘవేందర్ గౌడ్ సన్మానం

### మాజీ మంత్రి కేటీఆర్ శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీని బి. ఆర్. ఎస్ ప్రభుత్వం హయాములో అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపించి,రెండు సార్లు జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధించి,గత ప్రభుత్వం లో మెదక్ జిల్లా ఉత్తమ చైర్మన్ గా అవార్డు అందుకున్న మన తొలి మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్ గురువారం తెలంగాణ భవన్ లో ఆత్మీయ సన్మానం నిర్వహించి శాలు వాతో సత్కరించిన బి. ఆర్. ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ గారు, సత్కరించారు,ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి, మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గ రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరములో కెసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు



తూప్రాన్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతోనే తూప్రాన్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో చూపించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని ఆయన పేర్కొన్నారు, తెలంగాణ భవన్ లో శాల్వాతోని సత్కరించడం సంతోష్ కరమని ఆయన తెలిపారు.

## దేవాలయాల అభివృద్ధికి రేవంత్ ప్రభుత్వం కృషి చేస్తోంది



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్ :సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం జాతర ఉత్సవాలలో ఆయన నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారి ఆశీస్సులను తీసుకున్నారు. అనంతరం

### -కాకతీయుల కాలం నాటి పుల్లూరు బండ దేవస్థానం ను అభివృద్ధి చేస్తాం : మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు

ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో దేవాలయాల అభివృద్ధి మరుగున పడిందని, సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఆలయాల అభివృద్ధి చెందుతున్నాయని, అందుకు నిదర్శనం వేములవాడకు వందకోట్లు, మెదక్ జిల్లాలోని ఏడుపాయల దుర్గమ్మ దేవాలయానికి 35 కోట్లను ఆయన కేటాయించినట్లు తెలిపారు. కాకతీయుల కాలంనాటి విశిష్టత కలిగిన దేవస్థానం అయిన లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ను తప్పకుండా అభివృద్ధి చేస్తామని, ఆలయానికి కావలసిన ప్రతి ఒక్క పనిని తానే దగ్గరుండి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు గరిపల్లి రాములు, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ పుల్లూరి కనకయ్య గౌడ్, ఓబీసీ సెల్ మండల శాఖ అధ్యక్షులు గరిపల్లి వెంకటి, దేవస్థాన డైరెక్టర్లు గొడుగు రవి, ఒగ్గు యాదయ్య, దేవి రెడ్డి, వంశపారంపర్య అర్చకులు రంగాచార్యులు, రామకృష్ణ, శ్రీనివాసచార్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి శివ, అనిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు ఘనంగా సన్మానం

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మానభంగం మరియు ఫోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, 50 వేల రూపాయల జరిమానా నేరస్థునికి జైలు శిక్ష పడడానికి కీలకపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకట్ లింగం, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, కోర్ట్ మానిటర్ ఇన్స్పెక్టర్ కమలాకర్, కోర్టు కానిస్టేబుళ్లు కానిస్టేబుళ్లు స్రవంతి, స్వామి, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుళ్లు లోకేష్, శ్రీనివాస్ రెడ్డి, భరోసా సెంటర్ సిబ్బంది సౌమ్య, హరిత ను శుక్రవారం రోజున సిపి అనురాధ ఘనంగా సన్మానించి అప్రిసియేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించే సిబ్బందికి అధికారులను గుర్తించి రివార్డులో అవార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కేసులలో శిక్షల శాతం మరింత పెంచాలని సూచించారు. నేరస్తులకు శిక్షలు పడ్డప్పుడే నేరాలు చేయడానికి భయపడి




క్రైమ్ రేట్ తగ్గుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపి మధు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకట్ లింగం, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వాళ్లను నమ్మితే మింగుతారు

మర్కుక్ మేజర్ న్యూస్: తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లేసి గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలు నట్టేట ముంచుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.శుక్రవారం మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా కేసీఆర్ కార్యకర్తలతో మాట్లాడుతూ .తెలంగాణలో ఒక్క పథకం కూడా సరిగా అమలు కావడం లేదని అన్నారు. కైలాసం ఆడుతుంటే పెద్దపాము మింగినట్లుగా రాష్ట్ర ప్రజల పరిస్థితి తయారైందని తెలిపారు. మళ్లీ కరెంట్ కోతలు, మంచినీళ్ల కరువు కనిపిస్తోందని అన్నారు. ప్రజలు ప్రశ్నిస్తే కేసులతో కేసులు పెట్టించి వేధిస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఓట్ల కోసం కాంగ్రెస్

ముస్లింలను వాడుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఇక ప్రభుత్వంపై ప్రజల తరఫున ప్రత్యక్ష పోరాటం చేయాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. నమ్మి ఓట్లు వేస్తే ప్రజలకు మంచి గుణపాఠం చెప్తున్నారని సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టుల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని కాళేశ్వరం ఎండ పెడుతున్నారని వీటి గురించి హరీష్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ వేధిస్తోంది.. గురుకులాల్లో విద్యార్థుల పరిస్థితి చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన పథకాలు సంగతి పక్కనబెడితే.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కూడా గంగలో కలిశారని విమర్శించారు. కరోనా సమయంలో కూడా తాము రైతుబంధు, దళితబంధు, పింఛన్లు ఇలా ఏవీ ఆపలేదని

### - రైతు బంధుకు రాం రాం
### - చెప్పినా ప్రజలు వినలేదు.. అత్యాశకు పోయి ఓటు వేశారు
### - తులం బంగారానికి ఆశ పడి కాంగ్రెస్ కు ఓటేశారు
### -ఎర్రవల్లి ఫాంహౌస్ లో జహీరాబాద్ బీఆర్ఎస్ : కార్యకర్తలతో మాజీ సీఎం కేసీఆర్



గుర్తుచేశారు. 'కొత్త ప్రభుత్వానికి కాస్త సమయం ఇవ్వాలనే ఇన్ని రోజులు మౌనంగా ఉన్నాం గంభీరంగా చూస్తున్నా.. నేను కొడితే మాములుగా ఉండదు' అని కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫిబ్రవరి నెలాఖరులో బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించుకుందామని దానిని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు, జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా మైల బోనం



టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ : టేక్మాల్ మండలం బొడమట్పల్లి కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప స్వామి జాతర మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మైల బోనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు మహిళా బోనాన్ని గ్రామంలో నుండి ఊరేగిస్తూ వీర గంధాల వేషాధారణలతో నృత్యాలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. అనంతరం బీరప్ప స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజ నిర్వహించి బోనాన్ని సమర్పించారు.

## గుజరాత్‌లో పేటకు చెందిన గుడి చంద్ర శేఖర్‌కు ఘన సన్మానం



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరం పెట్ కు చెందిన రామాలయ అర్చకులు స్థానిక పురోహితులు రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్ ను గుజరాత్ లోని అహ్మదాబాద్ సబర్మతి ఆశ్రమం నందు ఘన సన్మానం చేశారు.. రుద్ర పరిషద్ అందోలు ఆద్వర్యం లో సంఘ సభ్యులు గత 10 రోజులుగా గుజరాత్ లో జ్యోతిర్లింగాల దర్శనం తో బాటు లోక కల్యాణం అర్థం ప్రత్యేక పూజలు అభిషేకములు పారాయణములు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంగ సభ్యులు గుడి. రాఘవేంద్ర చారి. జోషి. శేషాద్రి శర్మ. భుజంగ శర్మ. గుడి. శ్రీనాథ్.. ప్రముఖ వేద పండితులు జోషి ఆదిత్య శర్మ.రామేశ్వర్ రావు. శర్మ. తదితరులు మహిళా సభ్యులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారికిం లక్ష రూపాయలు ముందుగా ఇవ్వాలి

**- ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో 40 శాతం ఇల్లు ఉన్న వాళ్లకే చోటు కల్పించారు.**

**- బిఎస్పి పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్**




హుస్నాబాద్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు అర్హులు అయిన వారికి ఒక లక్ష రూపాయలు ముందుగా ఇవ్వాలని బిఎస్పి పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో దాదాపు 40 శాతం ఇండ్లు ఉన్నవాళ్లకే వచ్చాయని నిజమైన అర్హులకు రాలేదని చాలా మంది అనర్హులకే చోటు కల్పించారన్నారు. గతంలో కూడా హుస్నాబాద్ మున్సిపాలిటీలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితాలో దాదాపు ప్రకటించిన వారిలో 50 మందికి ఇల్లు ఉన్న వారికే రావడం జరిగిందన్నారు. ఈ విషయంలో బీఎస్పీ పార్టీ పక్షాన మున్సిపల్ కమిషనర్, వార్డు అధికారులను ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులలో సరియైన విచారణ జరిపి అర్హతలు ఉన్న వారికే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరమన్నారు. ఎవరైనా డబ్బులు తీసుకుని అనర్హులను ఎంపిక చేయాలని చూస్తే బీఎస్పీ పార్టీ పక్షాన జిల్లా కలెక్టర్, మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులకు తెలిపామన్నారు. కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్, సీనియర్ నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

# తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు



సిద్దిపేట:మేజర్ న్యూస్: జనాభా దామాషా ప్రకారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కులాల వారీగా రిజర్వేషన్స్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయకుమార్.తెలంగాణ బిసి బహుజన సంక్షేమ సంఘం య-వజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా సిద్దిపేట పట్టణానికి చెందిన సింగోజు మురళీకృష్ణ ఆచార్యులను నియమించారు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్.ఈ సందర్భంగా శుక్రవారం మురళీకృష్ణ ఆచార్యులకు సిద్దిపేటలో నియామక పత్రం అందజేశారు విజయ్ కుమార్.అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్ట్ గానే కాకుండా వివిధ రంగాల్లో తమ కుల సంఘంలో,బిసి కుల సంఘాల్లోని సభ్యులను కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ వారి హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న సింగోజు మురళీకృష్ణ ఆచార్యులని గుర్తిస్తూ ఈ పదవిలో అవకాశం కల్పించామని తెలియజేశారు.ప్రస్తుతం తెలంగాణ రాష్టంలో బీసీలు రాజ్యాధికారంలో వాటా కోరకు బలమైన ఉద్యమాలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా బీసీల లెక్కలు తీసి కులాల వారీగా వారి జనాభా ను ప్రకటించాలని జనాభా దామాషా ప్రకారం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కులాల వారీగా రిజర్వేషన్స్ కల్పించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు.ఈ సందర్భంగా సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ కు వారి కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.తను శాయశక్తులా కృషిచేసి తన బీసీ సామాజిక వర్గానికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వాసురి ఎల్లయ్య పాల్గొన్నారు.

# మాజీ సీఎం కెసిఆర్ ను కలిసిన సంగారెడ్డి బీఆర్ఎస్ నేతలు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ ను సంగారెడ్డి బీఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నేతృత్వంలో ఎర్రవెల్లిలోని ఆయన ఫాంహౌస్కు వెళ్లి కలిశారు. రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అని పార్టీ కోసం అందరు కృషి చేయాలని మాజీ సీఎం కెసిఆర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ప్రజలకు చేరవేయాలి, రాష్ట్రంలో ఒక్క పథకం కూడా సరిగా అమలు కావడం లేదు. నేను కొడితే మాములుగా ఉండదు. గట్టిగ కొట్టడం నా అలవాటు. మాములుగా కాదు గట్టిగా కొడుతా అని కెసిఆర్ వ్యాఖ్యనించారు. కెసిఆర్ ని కలసిన వారిలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, టి ఎన్ జి ఓ ఎస్ మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లత విజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నక్క మంజులత నాగరాజ్ గౌడ్, రామప్ప, లావణ్య ప్రభూ గౌడ్, విష్ణువర్ధన్, పవన్, శ్రవంతి విఠల్,



శ్రీకాంత్, లక్ష్మణ్, అశ్విన్, విఠల్, నాయకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వల్లంపట్ల గ్రామాన్ని ఎంపీటీసీగా ఏర్పాటు చేయాలి

మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామాన్ని ఎంపీటీసీగా ఏర్పాటు చేయాలని కోరుతూ వల్లంపట్ల గ్రామ అన్ని రాజకీయ పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు శుక్రవారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు వల్లంపట్ల గాగిలాపూర్ నర్సాయపల్లి గ్రామాలు ఎంపీటీసీ సింగ్మెంట్ గా ఉన్నాయని దీంతో మూడు గ్రామాల మధ్య దూరం ఎక్కువగా ఉండడం వల్ల పరిపాలన సౌలభ్యం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వల్లంపట్ల ఎంపీటీసీ ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. వల్లంపట్ల గ్రామాన్ని సపరేట్ ఎంపీటీసీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ లు కర్నే మనోహర్, వేల్పుల రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల ప్రకాశం, కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు



గుండె గోని మల్లేశం, కాంగ్రెస్ నాయకులు అల్ల పరిపూర్ణం, మీసా మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు మీసా ఐలయ్య, బీజేవైఎం నాయకులు నారదాసు సందీప్ సాయి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు)ఆకస్మిక తనిఖీ : జిల్లా కలెక్టర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి పట్టణం శాంతినగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లో గురుకుల పాఠశాల నిర్వహణ, భోజనశాల, హాస్టల్ పరిస్థితులు, వంటి అంశాలను ఆమె పరిశీలించారు. పాఠశాలలో వినియోగిస్తున్న బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర కిరాణా సరుకుల నిల్వలను భద్రపరిచే స్టోర్ రూమును తనిఖీ చేశారు. బియ్యం నాణ్యతను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బియ్యం తేమ గురించి ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్, తేమ చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సరైన రీతిలో నిల్వ చేయాలని సూచించారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించాలని ఆదేశించారు . విద్యార్థులకు అందించే భోజనం మెనూ ప్రకారం ఉందో లేదో పరిశీలించారు. విద్యార్థుల నుండి ఆహార నాణ్యత, రుచిని గురించి ఫీడ్బ్యాక్ కూడా తీసుకున్నారు. డైనింగ్ హాల్, కిచెన్ షెడ్యూల్, ఆహారం తయారీ విధానాలు, ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.టెన్త్ క్లాస్ విద్యార్థుల ప్రిపరేషన్పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించేందుకు విద్యార్థులకు అదనపు సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవదాస్ ఆర్ సి ఓ గౌతంకుమార్ , ఉపాధ్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యతో పాటు క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరం

**- బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి**

**- తాజా మాజీ కౌన్సిలర్ దేవలక్ష్మీ సంజీవరెడ్డి**

దుబ్బాకసూర్య మేజర్ న్యూస్:దుబ్బాక ము న్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత.పాఠశాలవిద్యార్థులకు బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి తండ్రి క్రి.శ. గోనేపల్లి అంజిరెడ్డి మాజీ కౌన్సిలర్ శ్రీమతి గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి తల్లి మట్ట గాలవ్వ ల జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలో పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు.ఈ కర్య క్రామన్ని ఉదేశి వారు మాట్లాడుతూ పోటీలో గెలుపు ఓటమి సహజంమని. విద్యతో పాటు అందరూ వ్యాయామ శిక్షణ కూడా అందరికీ ఉండ లని మంచి మంచి ఆటలు ఆడుతూ ఉరికి మంచి పేరు తీసుకోస్తారని ఆశిస్తున్నమన్నారు. రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయి ఆటలు కు ఎంపిక కావాలి. అలా ఎంపిక అయినా వారికి వారికి అవసరమయ్యే వాటిని నేను నా స్వంతంగా ఇస్తా అని హామీ ఇచ్చారు. పదవి కోసం కాదు ప్రజలకోసమే ప్రజమధ్యలో ఉంటా ప్రజా సేవయే మాదవ సేవలో ముందుఉంటానని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి




మద్దూర్/మేజర్ న్యూస్ : రాబోయే వేసవికాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులతో ఎంపీడీవో రామ్మోహన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే వేసవి కాలానికి మండలంలోని గ్రామాలలో ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆయా శాఖలకు అధికారులకు సూచించినట్లు తెలిపారు. గ్రామాలలో ఏఈ ఇంట్రా ఇతర శాఖల అధికారులు గ్రామాల వారీగా వెళ్లి నీటి సమస్యలను గుర్తించే జిల్లా అధికారులకు తెలియపరచాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ కృష్ణ, ఏఈ ప్రవళిక, ఏఈ ఇంట్రా, దినేష్, పంచాయతీ కార్యదర్శులు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక లో సివిల్ రైట్స్ డే



కొండపాక మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కొండపాక లో శుక్రవారం అధికారులు సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా హక్కులు విధుల గురించి అధికారులు ప్రజలకు తెలిపారు. అందరికీ సమాన హక్కులే ఉంటాయని ఎలాంటి భేద భావం లేకుండా కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని సూచించారు. సమాజంలో అందరూ సమానమేనని ఎవరిని కూడా చిన్న చూపు చూడడం తగలన్నారు కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ అధికారి రమణమూర్తి తహసిల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్స్ పెక్టర్ బాలకృష్ణ మూర్తి, పంచాయతీ కార్యదర్శి నరేష్, నాయకులు అంబటి బాలచందర్ గౌడ్, సురేందర్, మల్లేశం గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న

## : సీఎం రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: హైదరాబాద్ పట్టణంలోని గోషామహల్ నియోజకవర్గంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం వందేళ్ళ చరిత్రను తిరగరాస్తు పేదల పెద్దాసుపత్రి నయా ఉస్మానియా హాస్పిటల్ ను గోషామహల్ లో 26ఎకరాల విస్తీర్ణంలో 2000 పడకల సామర్థ్యంతో అత్యాధునిక వైద్య సాంకేతికతో కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నే విధంగా కొత్త ఆసుపత్రి నిర్మాణనికి శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేల బృందం కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కృష్ట, అతిఉత్కృష్ట సేవా పథకాలు పొందిన అధికారులను సిబ్బందిని అభినందించి, సేవా పథకాలు అందజేసిన పోలీస్ కమిషనర్అనురాధ




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్కృష్ట సేవా పథకాలు పొందిన శ్రీరామ్ ఏఆర్ కానిస్టేబుల్,మల్లికార్జున్ఏఆర్ కానిస్టేబుల్ , మమ్మద్ నసీమా మహిళ హొంగార్డ్ , అతి ఉత్కృష్ట సేవా పథక్ పొందిన వెంకటరమణారెడ్డి ఏఎస్ఐ గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ , గోపాల్ రెడ్డి ఎస్ఐ సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ప్రభాకర్ హెడ్ కానిస్టేబుల్ చేర్యాల పోలీస్ స్టేషన్,నారాయణ, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్,యాదయ్య, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, ప్రభు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ,జీవన్ రెడ్డి హొంగార్డ్ , అలెగ్జాండర్ నిత్యానందం ఏఆర్ఎస్ అధికారులను,సిబ్బందిని శుక్రవారం రోజున పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అభినందించి సేవా పథకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిభ కనబరిచే సిబ్బందిని అధికారులను గుర్తించి వారిని ప్రోత్సహించే రివార్డులు, అవార్డులు, సేవా పతకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫంక్షనల్ వర్టికల్ వారిగా పోటీపడి విధులు నిర్వహించి రివార్డులు, అవార్డులు పొందాలని సూచించారు. కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్లో కచ్చితంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు.




## అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలను తమ సొంత పిల్లలుగా ఆదరించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలను తమ సొంత పిల్లలుగా ఆదరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం బ్యాతోల్ గ్రామపంచాయతీ లోని అంగన్వాడి కేంద్రం మరియు ప్రాథమిక పాఠశాల గ్రామ పరిసరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారుఅంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు పనితీరు.ఆదర్శం అని చెప్పారు. అంగన్వాడీ






కేంద్రాల్లో పిల్లలు, గర్భి ణీలు, బాలింతలు, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా చూడాలని అన్నారు. పిల్లలతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి వారికి అందిస్తున్న పౌష్టికాహారం ఆహారం వివరాలను తెలుసుకొని, చిన్నపిల్లలకు కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించి పిల్లలతో కలిసి ఆహారాన్ని తీసుకున్నారు. అంగన్వాడీ లోని పిల్లలతో కాసేపు సరదాగా



గడిపారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా వారికి నేర్పిస్తున్న విద్యాభోదనలు, రైమ్స్ కలెక్టర్ ఆలకించారు. ఈ సందర్భంగా పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు . ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన



కలెక్టర్ స్వయంగా పాఠాలు బోధించి విద్యార్థిని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాల పరిసర ప్రాంతాలను కలియ తిరిగి డ్రింకింగ్ వాటర్, కిచెన్ షెడ్, ఇతర సౌకర్యాలను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు.గ్రామంలో పారిశుధ్య పనుల పరిశీలనలో, పారిశుధ్య పనులకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు సూచించడం జరుగుతుందన్నారు. కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలి,, తీసిన చెత్తను డంపింగ్యార్డుకు తరలించాలి, దోమల వ్యాప్తిని నివారించేలా ప్రజలకు అవగాహన కల్పించాలి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలి. కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ను మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దనం నాగేందర్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జెడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని మండలాలను గ్రామాలను అభివృద్ధి చేయాలని అలాగే పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించినారని తెలిపారు.

## ఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్‌కు

### మాజీ మంత్రి కేటీఆర్ సన్మానం



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పాలకవర్గం ఈనెల 26వ తేదీన ముగిసిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ లకు శుక్రవారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ రుబీనా నజీబ్ ను మాజీ మంత్రులు కేటీఆర్ మహమ్మద్ అలీ ఘనంగా శాలువ తో సత్కరించి మెమొంటో అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం ఖానాపూర్ (కె) గ్రామానికి చెందిన నార్ల రవీందర్ కుమార్తె వివాహనిశ్చితార్థం (ఎంగేజ్మెంట్) కార్యక్రమానికి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు ఉప్పరి మోహన్ సాగర్, సాయిలు సాగర్ పవార్ సింగ్ అంజిగౌండ కమ్మరి సాయిలు హన్మంత్ రెడ్డి కోటగిరి బాలయ్య, ప్రశాంత్ సాగర్ నడిల్ల రవీందర్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కల్హేర్ మండలం ఖానాపూర్ కె గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్ మనవరాలు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి శుక్రవారం హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట రిటైర్డ్ రికార్డ్ అసిస్టెంట్ సాయిలు సాగర్, నాయకులు సంగయ్య, మోహన్ శ్రీనివాస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న

**మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

దుబ్బాక/ అక్బర్ పేట భూంప ల్లి సూర్య మేజర్ న్యూస్: దక్షిణ కాశీగా పిలవబడే అక్బర్ పేట– భూంపల్లి మండలంలోని కూడవెల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని శుక్రవారం రోజున మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాఘమాస అమావాస్య రోజు కూడవెల్లి రామలింగేశ్వర ఆలయంలో వైభవంగా పూజలు జరుపు కోవడం ఇక్కడి ఆనవాయితీ అన్నారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మాండవ్య నదిలో పుణ్యస్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలుగుతాయన్నారు. జాతర ముగిసే వరకు ఆలయ ప్రాంగణంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు పకడ్బందీగా ఉత్సవ ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ చైర్మన్ ఉషయ్యగారి రాజిరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సంకేత శర్మ, కమిటీ సభ్యులు వెలుపుల యాదయ్య, పుద్దోజు ప్రభాకర్ చారి. కమటం లతా మల్లేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపిటిసి సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి అంజయ్య కుమారుడు శ్రీనివాస్ కుమార్తె నూతన వస్త్రధారణ కార్యక్రమానికి శుక్రవారం హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన జిఎంఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ ఈ కార్యక్రమంలో వారి వెంట కంగ్టి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారాం తాజామాజీ ఎంపీపీ పండరి యాదవ్ మాజీ వైస్ ఎంపీపీలు అంజి రెడ్డి నారాయణ రెడ్డి ఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నమ్లిమేట్ తాజామాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి కల్హేర్ మండల రైతు సమన్వయ సమితి తాజామాజీ అధ్యక్షులు దుర్గా రెడ్డి ఖేడ్ మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రార్ గ్రామతాజా మాజీ సర్పంచ్ ప్రభాకర్ వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు క్రిష్ణ రెడ్డి వెంకటేశం సేట్ బాబు సేట్ భూపాల్ మున్సిపల్ 4వ వార్డ్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ ఆకుల రాములు మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గూడు చెదిరిన దృశ్యం కవితా సంపుటిలో నిర్వాసితుల గోసను కండ్లకు కట్టినట్లు వివరించారు

**- 50 టిఎంసిలతో మల్లన్న సాగర్ అవసరం లేదని చెప్పినా అప్పటి ప్రభుత్వం వినలేదు - భౌగోళిక పరిస్థితుల పరంగా పెద్ద ప్రాజెక్ట్ లతో భూకంపాలకు దారితీస్తుంది ఘోష్ కమిటి ఎంక్వైరీ జరుగుతుంది : ఎమ్మెల్సీ కోదండరాం**



సిద్దిపేట:మేజర్ న్యూస్: 50 టిఎంసీలతో మల్లన్న సాగర్ ఏర్పాటు అవసరం లేదని,పరిధిని తగ్గించి నిర్వాసితుల సంఖ్య తగ్గించాలని గత ప్రభుత్వానికి ఎంత చెప్పినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని ఎమ్మెల్సీ కోదండరాం ఆరోపించారు. ఈ విషయంపై జస్టిస్ గోష్ కమిషన్ ఎంక్వయిరీ కొనసాగుతుందని ఆయన తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో గురువారం సాయంత్రం మల్లన్న సాగర్ నిర్వాసితులపై కొండి మల్లారెడ్డి రాసిన కవిత సంపుటి గూడు చెదిరిన దృశ్యం పుస్తకావిష్కరణలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి తో కలిసి పుస్తకం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టుల్లో భూములు,ఇండ్లు కోల్పోయి రోడ్డున పడ్డ రైతుల జీవితాలను రచయిత కళ్ళకు కట్టినట్టుగా చూపించారన్నారు. భౌగోళిక పరిస్థితుల పరంగా అంత పెద్ద ప్రాజెక్టు ఆ ప్రదేశంలో నిర్మిస్తే భూకంపాలకు దారితీస్తుందని కేంద్ర సంస్థలు హెచ్చరికలు జారీ చేసినా కూడా గత ప్రభుత్వం బేఖాతరు చేసిందని గుర్తు చేశారు. ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన రైతులకు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు సరైన న్యాయం జరగలేదన్నారు. మల్లన్న సాగర్ లో భూమిని కోల్పోయిన ఒక రైతు తన ఇంట్లో తానే స్వయంగా చితి పేర్చుకొని చనిపోయిన సంఘటనలు సైతం ఉన్నాయన్నారు. నిర్వాసితుల స్థితిగతులపై కొండి మల్లారెడ్డి రాసిన గూడూ చెదిరింది కవితా సంపుటి చదివి నిర్వాసితుల జీవితాల్లోకి తొంగి చూస్తే వారు ఎంత దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నార తెలిసిందన్నారు. నిర్వాసితులు ఇప్పటికీ ఆత్మగౌరవంతో బతకలేకపోతున్నారన్నారు. నిర్వాసితుల జీవిత స్థితిగతులపై కొండి మల్లారెడ్డి ఇంత చక్కగా పుస్తకం రాయడం గొప్ప విషయమని అందుకు ఆయనను అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మంతరెడ్డి,కిసరి స్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ వృత్తిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



కౌడిపల్లి మేజర్ న్యూస్: గౌడ వృత్తిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం నాడు హైదరాబాదులోని ఆప్కారి జాయింట్ కమిషనర్ శాస్త్రి కి వినతి పత్రం గౌడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రం దుర్గా గౌడ్ ఆధ్వర్యంలో సమర్పించడం జరిగింది. అంతనం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్టంలో గౌడ వృత్తి పై ఆధారపడిన 25వేల మంది ఉన్నారని అందరికీ గుర్తింపు కార్డులు లేకపోవడం వలన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు కుండా పోతున్నాయని అన్నారు. సొసైటీ ఎన్నికలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించాలని కానీ 15 ఏళ్ల కిందట నిర్వహించినవే కొనసాగుతున్నాయని విషయంలో అధికారులు జాప్యం వహిస్తున్నారని అన్నారు. అధికారులతో చర్చించి గీతా పారిశ్రామికుల సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా కోరారు. నూతన గ్రామపంచాయతీలు ఏర్పడిన పదేళ్లు దాటిన అక్కడ కొత్త సొసైటీలు టిఆఫ్టిలు ఇవ్వడం లేదు. కళ్ళు వృత్తిదారుల కోసం అబ్కారీ శాఖ ఉండగా పోలీస్ శాఖ జోక్యం చేసుకుని వృత్తి చేసేవారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నార అన్నారు. తక్షణమే వారి జోక్యం చేసుకోకుండా ప్రభుత్వానికి నివేదిక పంపి వారికి అండగా నిలవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సొసైటీ, టిఎఫ్టి లు దరఖాస్తు చేసుకున్న నెలల తరబడి పెండింగ్లో ఉన్న మీ తక్షణమే మంజూరు చేయాలని సమర్పించల్నా లేఖలో వివరించారు. అలాగే వృత్తి చేసే వారందరికీ కాటమయ్య కవచం అందించి ప్రమాదాలనుండి రక్షించాలని ఈ సందర్భంగా కొన్ని ముఖ్యమైన అంశాలను లేఖలో పొందుపరిచి ఆప్కారి జాయింట్ కమిషనర్ కు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి అజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న విద్యా సంస్థల పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి గత రెండు నెలల నుంచి ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న విద్యాసంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని ఆరోపించారు. జిల్లా విద్యాధికారి. జిల్లాలో అడ్మిషన్లు తీసుకుంటున్న విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి అని తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి గీతా స్కూల్, రిషి మెమోరియల్ స్కూల్ ముందస్తు అడ్మిషన్లు జిల్లాలో ప్రారంభం చేస్తున్నాయి అని తెలిపారు. గత రెండు నెలలుగా విద్యా సంవత్సరం పూర్తికాకుండానే ముందస్తుగా అడ్మిషన్లు చేస్తున్న విద్యా సంస్థల గుర్తింపును రద్దు చేస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలి విద్యాసంస్థల అడ్మిషన్లను నిలిపివేయాలి అని అన్నారు. అలాగే జిల్లాలో అడ్మిషన్లు ప్రారంభం చేస్తున్న జిల్లా విద్యాధికారి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని ఆరోపించారు. అలాగే మండలాలలో ఉన్నటువంటి ఎం.ఈ.వో లు కూడా ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు. తక్షణమే అడ్మిషన్లుతీసుకుంటున్నటువంటి విద్యా సమస్యలపై చర్యలు తీసుకుంటూ విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలీ అని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నది. లేదా పెద్ద ఎత్తున విద్యా సమస్యలపై ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఫిజికల్ సైన్స్ లో సత్తా చాటిన విద్యార్థులు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మోడల్ హై స్కూల్ విద్యార్థులు మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ లో సత్తా చాటారు. పదో తరగతికి చెందిన ముగ్గురు విద్యార్థులు మోహన్ మొదటి బహుమతి, కార్తీక , ఇస్మాయిల్ కి ద్వితీయ బహుమతి సాధించారు. టాలెంట్ టెస్ట్ లో మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ శ్రీదేవి అభినందనలు తెలిపారు.

# పేటలో డప్పుల ప్రదర్శన ర్యాలీ



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : ఈనెల 7వ తేదీన హైదరాబాదులో నిర్వహించే లక్ష డప్పుల ప్రదర్శనకు పెద్ద శంకరంపేటలో శుక్రవారం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో 100 డప్పుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు.. పెద్ద శంకరంపేట మండలం తరపున లక్ష డప్పుల ప్రదర్శన కోసం సంఘీభావం తెలుపుతున్నామన్నారు.. కాగా ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జంగం శ్రీనివాస్.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు తదితరులు మద్దతు ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య.. మండల అధ్యక్షుడు రోమాల సాయిలు.. బాధ్యులు.. మాణిక్యం సంగయ్య తుకారాం నాగరాజు సురేష్ పాండు బేతయ్య కిష్టయ్య ఆయా గ్రామాల బాధ్యులు డప్పుల ప్రదర్శనలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం



పటాన్ చెరు మేజర్ న్యూస్ : నేడు 33/11 కె.వి పటాన్ చెరు పట్టణంలోని సబ్స్టేషన్ నుంచివచ్చే 11 కె.వి ఫీడర్ మెయింటెనెన్స్ కోసము, కొత్త సర్వీసులు రిలీజింగ్ చేయడం కోసం మరియు చెట్ల నరికివేత సందర్భంగామధ్యానం 02:00 గంటల నుండి సాయంత్రం 05:00 వరకు 33/11 కె.వి పటాన్ చెరు పట్టణంలోని సబ్స్టేషన్ నుంచివచ్చే 11 కె.వి పట్టణ ఫీడర్ 3 గంటల విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు జేపీ కాలనీ రోడ్ నం. 1, 2, 3, 4, 5, నగులగడ్డ, ఎమ్.జి. రోడ్, ముదిరాజ్ బస్తి, జిహెచ్ఎమ్సి కార్యాలయ పరిధి, అంబేద్కర్ నగర్ కాలనీ, భగత్ గల్లీ, రామ్ మందిర్ ,వేంకటేశ్వర థియేటర్ రోడ్, ఇండస్ట్రీలు పైన తెలిపిన కాలనీ వాసులందరూ ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సహకరించగలరని కోరుతున్నాం.పి. జగదీశ్వరరావు ఏఏఈ ఆపరేషన్, విజ్ఞప్తి చేయడం జరిగింది.

# వేల గొంతులు - లక్షల డబ్బులు మహా ప్రదర్శన

**వాల్ పోస్టర్, కరపత్రం విడుదల**



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ అధ్యక్షతన వేల గొంతులు లక్షల డబ్బుల మహా ప్రదర్శన విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లివేల గొంతులు – లక్షల డప్పులులి విజయవంతం చేయాలి. మన జిల్లా నుండి అన్ని అనుబంధం సంఘాలు పెద్దఎత్తున హైదరాబాద్ కు తరలిరావాలి. అందరము భాగస్వాములమై అయి విజయవంతం చేద్దాము.. ఈ కార్యక్రమంలో పెద్ద గీత మాదిగ మహిళా సమైక్య రాష్ట్ర నాయకురాలు, అబ్రహం మాదిగ ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు, ముప్పారం ప్రకాష్ మాదిగ, సాహసం రాష్ట్ర అధ్యక్షులు, మాతంగి చిరంజీవి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సడకుల కృష్ణ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు, రామ్ చందర్ మాదిగ ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, దేవరంపల్లి అశోక్ మాదిగ ఎంజెఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్, గంధగళ్ళ వీరయ్య మాదిగ ఎంఎస్పి జిల్లా గౌరఅధ్యక్షులు, ముత్తర గళ్ళ రాజు మాదిగ, గందగల్ల ప్రసాద్ మాదిగ, సంగమేశ్వర్ మాదిగ, అమృత్ మాదిగ, మొగులయ్య మాదిగ, నవీన్ మాదిగ, రవి మాదిగ, గంగేరి శ్రీనివాస్ మాదిగ, నవాజ్ మాదిగ, జార్జ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.